

www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

ఆదివారం । 26 । ఏప్రిల్ । 2026




# నైపుణ్యాభివృద్ధి శిక్షణతో యువతకు ఉపాధి బాటలు

- నాగర్ కర్నూల్ జిల్లా గ్రామీణ ప్రాంత యువకులకు ఇదొక సువర్ణ అవకాశం
- రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు
- నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:**
నాగర్ కర్నూల్ గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా కీలక అడుగుగా నిలిచే నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి మిగతా 2లో..




# జనగణనలో స్వీయ గణన

- నేటి నుంచి మే 10 వరకు
- నల్గొండ జిల్లాలో 5 లక్షల 3 వేల గృహాలు
- కలెక్టర్ చంద్ర శేఖర్

**నల్గొండ, అక్షిత ప్రతినిధి:** జనగణన-2027 ప్రక్రియలో భాగంగా, ప్రజల సౌకర్యార్థం ప్రవేశపెట్టిన “స్వీయ గణన” విధానాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఒక కోరారు. మిగతా 2లో..



# సమాజ హితమే లక్ష్యం

- జర్నలిస్టులకు విరాహత్ అలీ పిలుపు
- ఘనంగా జన్మదిన వేడుకలు

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**
సమాజ హితం కోసం జర్నలిస్టు పనిచేస్తూ ముందుకు సాగాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ పిలుపునిచ్చారు. శనివారం ఆయన జన్మదిన వేడుకలను టీయూడబ్ల్యూజే నాయకులు జర్నలిస్టులు పెద్ద ఎత్తున వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా పలుచోట్ల కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే సేవా మిగతా 2లో..

# సమస్యల పరిష్కారమే లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రతి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి
- ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం మంచి పరిపాలనకు నిదర్శనం
- ప్రజాదర్బార్‌లో సమస్యలు స్వీకరించి త్వరితగతిన పరిష్కారం
- నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజాదర్బార్ మంత్రి పొంగులేటి



**ఖమ్మం/అక్షిత బ్యూరో:**
ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సిపి సునీల్ దత్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ పి.శ్రీనివాస్



రెడ్డిలతో కలిసి మంత్రి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లకు పైగా కాలంగా ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను అధికారులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. గతంలో ప్రజలు అధికారుల చుట్టూ తిరిగే వారని ప్రస్తుతం ఇందిరమ్మ పాలనలో అధికారులు ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసమే ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.రాజకీయాలు ఎన్నికల వరకు మాత్రమే పరిమితమని అనంతరం ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై పారదర్శకంగా వివరాలు తెలియజేస్తూ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. మిగతా 2లో..

# కొనుగోళ్లలో జాప్యం వద్దు

- వలిగొండ మార్కెట్ యార్డ్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- జనగణనలో ఇబ్బందులు రానివ్వద్దు
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి/వలిగొండ /అక్షిత న్యూస్:**
ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరగవద్దని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. ఈ సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును శనివారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్



యార్డులో పర్యటించారు. మార్కెట్ యార్డులో వలిగొండ, మల్లేపల్లి గ్రామాల ధాన్యం పోయడం జరుగుతుందని రైతులు తెలిపారు. టార్పాలిన్ కవర్ల సమస్యను పరిష్కరించాలని రైతులు కలెక్టర్ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం చేయవద్దని రైతులకు తమ ధాన్యాన్ని కాపాడుకునేందుకు అవసరమైన టార్పాలిన్ అందించాలని ఆయన అధికారులకు కవర్లను సూచించారు. మిగతా 2లో..

# కొనుగోళ్లలో జాప్యం వద్దు

(మొదటి పేజీ తరువాయి)

### జనగణన ఎన్యూమరేటర్లకు శిక్షణను తనిఖీ

అదేవిధంగా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్ల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎన్యుమరేటర్లతో మాట్లాడుతూ జన గణనలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కచ్చితమైన సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. స్వీయ గణనపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బీమా నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారిని రోజా రాణి, తహసీల్దార్ దశరథ, మార్కెట్ సెక్రటరీ దివ్య, మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, ఆలకుంట శ్రీను, ఎన్యుమరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజా దర్బార్‌లో వచ్చిన ఫిర్యాదులను వారం నెల మూడు నెలల వ్యవధిలో పరిష్కరించేలా ప్రణాళిక రూపొందించి చర్యలు తీసుకుంటా మని మంత్రి తెలిపారు.ఏప్రిల్ 27 నుంచి ప్రతి ఉమ్మడి జిల్లా పరిధి లో ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు కలిసి రెవెన్యూ హౌజింగ్ శాఖల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.వేసవి కాలంలో త్రాగునీరు విద్యుత్ సమస్యల నివారణకు చర్యలు తీసుకున్నామని ప్రతి గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.న్యాయమైన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని మంత్రి భరోసా ఇచ్చారు. ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ మంత్రివర్యులు వివిధ శాఖల అధికారులు ఒకే వేదికపై ప్రజల ఫిర్యాదులు స్వీకరించి వాటి పరిష్కారంపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజలకు భరోసా కల్పించే విధంగా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను గ్రామ వారీగా గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నా మని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్క రించడం మంచి పరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు. రాయిగూడెం, అజయ్‌తండా చెరువు మాదారం మంగాపురం తండా అప్పల నరసింహపురం బుద్దారం కట్టుకాచారం కొంగర రాజారాంపేట భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి ముఖాముఖి భేటీ అయ్యారు. ప్రజాదర్బార్‌లో సమస్యలు వింటూ అర్జీలు స్వీకరించారు.

అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరికి తీసుకెళ్తున్నామని తెలిపారు. మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి క్లస్టర్‌లో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. క్లస్టర్ సమావేశాల్లో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను అదే చోట పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు భూ సమస్యలు పెండింగ్ పెన్షన్లు తదితర అంశాలను గుర్తించి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల వద్దకే వెళ్లి సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ ధ్యేయమని గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో ఇళ్లులు ఇవ్వలేదని తమ ప్రభుత్వం తొలి దశలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేసిందని త్వరలో మరొక దశ ఇళ్లు మంజూరు చేయనున్నామని పేర్కొన్నారు.

భూభారతి ద్వారా అనేక భూ సమస్యలు పరిష్కరించా మని మిగిలిన సాదాబైనామా సమస్యలను కూడా పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వి సీతారాములు మండల ప్రత్యేక అధికారి వివిధ శాఖల ఉన్నతాధికారుకు జిల్లా అధికారులు ఆర్డీఓ శ్రీనివాస్ తహసీల్దార్ రాంప్రసాద్ ఎంపీడీఓ వివిధ గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జనగణనలో స్వీయ గణన

(మొదటి పేజీ తరువాయి)

శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలో స్వీయ గణన ప్రక్రియ 26 ఏప్రిల్ 2026 నుండి 10 మే 2026 వరకు నిర్వహించడం జరుగుతుందని, జనగణనను ప్రభుత్వం రెండు దశల్లో నిర్వహిస్తున్నదని మొదటి విడత మే 11 నుండి జూన్ 9 వరకు హౌస్ లిస్టింగ్ హౌస్ సెన్సెస్ ఉంటుందని, ఫిబ్రవరి 9, 2027 నుండి ఫిబ్రవరి 28, 2027 వరకు జనగణన ఉంటుందని తెలిపారు. జనగణన ప్రక్రియలో భాగంగా ముఖ్యమైన స్వీయ గణనలో అందరూ భాగస్వాములు కావాలని, ప్రజలు తమ వివరాలను స్వయంగా అధికారిక వెబ్ పోర్టల్ se.census.gov.in ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.?కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు 15 నుండి 20 నిమిషాల్లో ఈ ప్రక్రియను పూర్తి చేయవచ్చని,నమోదు పూర్తయ్యాక మొబైల్ లేదా ఇమెయిల్‌కు ఒక ఎస్‌ఈ ఐడీ వస్తుందని,? తర్వాత దశలో ఎన్యూమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఈ ఎస్‌ఈ ఐడీ చూపిస్తే నమోదు ధృవీకరణ పూర్తవుతుందని తెలిపారు. నల్గొండ జిల్లాలో 5 లక్షల 3 వేల గృహాలు ఉన్నాయని, 3729 హౌసింగ్ బ్లాక్ లను, 479 సర్కిల్లను ఏర్పాటు చేయడం జరిగిం దని, 3179 గణకులను 531 మంది



సూపర్వైజర్లను, 41 మంది చార్జి అధికారులను నియమించినట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి నిర్వహిస్తున్న ఈ జనగణన పూర్తిగా డిజిటల్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విడత నిర్వహించే జనగణమనలో కులం వివరాలను కూడా నమోదు చేయడం జరుగుతుందని, జనగణనకు సంబంధించి నాలుగు విడతల శిక్షణ నిర్వహించాల్సి ఉండగా, ఇదివరకే రెండు విడతలు పూర్తి చేశామని ,ఏప్రిల్ 27 నుండి మూడో విడత శిక్షణ ఇవ్వనున్నామని వెల్లడించారు. స్వీయగణనపై విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలని, దీనివల్ల రాష్ట్ర, జాతీయ స్థాయిలో రూపొందించే పథకాలకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, సిపిఓ శ్రీనివాస్ నాయక్, డిపిఆర్ఓ యు.వెంకటేశ్వర్లు, హాజరయ్యారు.

# 252 జీ.ఓ. ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ

**- జిల్లా కలెక్టర్ హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** జిల్లాలో 252 జి ఓ ప్రకారం అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అంధ జేస్తామని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటి సమా వేశానికి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సవత్సరము నకు గాను కమిటి ఆద్వర్యంలో మొదటి విడతలో 94 నూతన అక్రిడిటేషన్ కార్డులు మంజూరి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల జారి నిరంతర ప్రక్రియ అని తెలిపారు. అక్రిడిటేషన్ కార్డు కొరకు ధరఖాస్తు చేసుకున్నవారు 252 జి ఓ లో పేర్కొన్న అవసరమైన దృవ పత్రాలను సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ ఎస్ సంపత్ కుమార్ , జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ సభ్యులు అబ్దుల్ రహమాన్, రవి నాయక్, తుకారాం, సంతోష్, ప్రకాష్ గౌడ్, చందు, ఆబిద్ అహ్మద్, వినయ్ కుమార్, బి రాజు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణతో యువతకు ఉపాధి బాటలు

(మొదటి పేజీ తరువాయి)

జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని ఈవీఎం గోదాముకు సమీపంలో ఉన్న ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని శుక్రవారం రాత్రి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవితో కలిసి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు.





యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు విభిన్న రంగాల్లో ఉచిత శిక్షణ అందించనున్నారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కూడా అత్యంత అవసరమని, నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారానే యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా ఎంపీ డాక్టర్ మల్లు రవి, మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ...... జిల్లాలో యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రత్యేకంగా కృషి చేసి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ శిక్షణ కేంద్రం ద్వారా సుమారు 70 రకాల కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. ప్రతి కోర్సుకు 30 మంది అభ్యర్థులను ఎంపిక చేసి, సంవత్సరానికి దాదాపు 167 బ్యాచ్ ల నిరుద్యోగ యువతీ యువకులకు కోర్సులను నిర్వహించనున్నట్లు, వివరించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు విభిన్న రంగాల్లో ఉచిత శిక్షణ అందించనున్నారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలు కూడా అత్యంత అవసరమని, నైపుణ్యత పెంపొందించుకోవడం ద్వారానే యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే నిరుద్యోగ యువతకు శిక్షణ అందించేందుకు ఈ కేంద్రం ఎంతో దోహద పడుతుందని, ముఖ్యంగా స్థానిక యువత తమ ఆసక్తులకు అనుగుణంగా వివిధ కోర్సులను ఎంపిక చేసుకుని ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

శిక్షణ పొందే అభ్యర్థులు కేవలం సర్టిఫికెట్ కోసం కాకుండా, పూర్తిస్థాయిలో శిక్షణను గ్రహించి, ప్రాక్టికల్ పరిజ్ఞానాన్ని సంపాదించుకోవా లని, ఈ నైపుణ్యాలు భవిష్యత్తులో వారికి ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అదనంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.


త్వరలో రాష్ట్రంలో సమగ్ర స్కిల్ సర్వే నిర్వహించి, నిరుద్యోగుల నైపుణ్యాలను గుర్తించి, తగిన రంగాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కేంద్రం నిర్వహించబడనుండగా, స్థానిక యువతకు ఇది ఒక సువర్ణావకాశమని, యూనియన్ బ్యాంక్ అధికా రులు సీఎస్ఆర్ నిధులతో ఈ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినంద నీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, జివి శ్యామ్ ప్రసాద్ లాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర్, యూనియన్ బ్యాంక్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సమాజ హితమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమాలను చేపట్టారు ఈ సందర్భంగా హైదరాబాద్లో యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిత్యం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి శ్రమించే జర్నలిస్టులు రాబోయే రోజుల్లో ఎదురయ్యే సమస్యలను కూడా ధైర్యంగా ఎదుర్కొవాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న జర్నలిస్టులను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ తాను అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల సాధనకు మన వంతు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే శ్రీకాంత్ రెడ్డి సలీం మేకల సత్యనారాయణ కిషన్ శివ శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్షిత జాతీయ దినపత్రిక యాజమాన్యం తరఫున మేనేజింగ్ ఎడిటర్ ఎం దాస్ విరహత్ అలికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సారథ్యంలో జర్నలిస్టులు మరింత ఎత్తుకు ఎదగాలని పిలుపునిచ్చారు



## ఎంపీ ఎమ్మెల్యే చేతుల మీదుగాదళితరత్న
# అవార్డు అందుకున్న రావుల శ్రీనివాస్

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** మహనీయుల ఉత్సవాల సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న హైదరాబాదులోని రవీంద్రభారతిలో దళిత ఉద్యమ నాయకులను ప్రోత్సహించే విధంగా దళితుల ఆత్మగౌరవం కోసం ప్రతినిత్యం పాటుపడే వ్యక్తులకు దళిత రత్న అవార్డు అందించడంలో భాగంగా నాకు జాతీయ మాల మహానాడు నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులైన రావుల శ్రీనివాసులు అనే నాకు ఉత్సవాల కమిటీ కో చైర్మన్ మహేందర్ ఆధ్వర్యంలో తీసుకున్న దళితరత్న అవార్డును మా శాసన సభ్యులు కశిరెడ్డి నారాయణరెడ్డి నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు దళిత జాతి ముద్దుబిడ్డ డాక్టర్ మల్లు రవి చేతుల మీదుగా దళితరత్న అవార్డ్ ను అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ రత్న మాల ఆనంద్ దళిత నాయకులు రాం పర్వతాలు మాజీ ఎంపీటీసీ గోరెటి శ్రీనివాసులు మాజీ కౌన్సిలర్ మా అన్న రావుల చెన్నకేశవులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోరటి జంగయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు (వంశి ఆర్ట్) కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని నా సొంతూర్లే..!

### రాజకీయ కక్ష సాధింపులు వద్దు..
### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హితవు

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** ప్రతి ఊరు నా సొంత ఊరేనని, అభివృద్ధి తన అభిమతమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ స్పష్టం చేశారు. గడచిన రెండేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి చేశానని,మాకు రాజకీయ కక్ష సాధింపులు అవసరం లేదని ఎమ్మెల్యే అన్నారు.. శనివారం షాద్ నగర్ నియోజకవర్గ నందిగామ మండలంలో ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం కోసం వచ్చిన



ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని వీర్లపల్లిలో జరిగిన పల్లె ప్రకృతి వనంలో మొక్కలు పీకేశారని రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఆ స్థలంలో ప్రజల సౌకర్యార్థం రూ.1 కోటి 75 లక్షలతో మల్టీపర్పస్ బిల్డింగ్ నిర్మాణం చేపట్టబోతున్నామన్నారు. అందరూ ఇటువంటి అభివృద్ధినీ స్వాగతించాలని, మొక్కల పంచాయతీ రాజకీయం చేయొద్దన్నారు.అవసరమైతే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, కాంగ్రెస్ సీనియర్ నేత పసుల బుచ్చయ్య గ్రామస్థులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్ లో జరుగుతున్న ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ

## అదనపు జిల్లా జనగణన అధికారి మరియు
# జెడ్పీ సీఈఓ దేవ సహాయం

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రంలోని పెద్దకొత్తపల్లి జెడ్పీహెచ్ఎస్ లో జరుగుతున్న ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ రెండవ దశకు ఆకస్మికంగా అదనపు జిల్లా జనగణన అధికారి మరియు జెడ్పీ సీఈఓ విచ్చేశారు. గృహ జాబితా మరియు గృహ జనగణన సమయంలో ఏమి చేయాలో, ఏమి చేయకూడదో వారికి



మార్గదర్శనం చేసి, స్వీయ గణనపై అవగాహన కల్పించారు. చివరగా, వారి గృహ జాబితా బ్లాక్ నుండి ఏ ఒక్క భవనాన్ని కూడా విడిచిపెట్టకూడదని వారికి సూచించారు.







# లోకేశ్వరం-భైంసా మండలాల్లో అక్రమ ఇసుక రవాణా

### "మన ఇసుక వాహనం"
### అమలు నిరసనగా... జీపీఓలపై తీవ్ర ఆరోపణలు
### జోరుగా... గ్రామస్థాయిలో అవినీతి ఆరోపణలు

**నిర్మల్ అక్షిత బ్యూరో:** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించిన "మన ఇసుక వాహనం" యాప్ ద్వారా ఇసుక విక్రయాలను పారదర్శకంగా నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, లోకేశ్వరం మరియు భైంసా మండలాల్లో మాత్రం పాత పద్ధతుల్లోనే అక్రమ




ఇసుక రవాణా కొనసాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

లోకేశ్వరం మండలంలోని పుష్పూర్ సాత్ గమ్, బిలోలి హవర్గ, మన్మత్ తదితర గ్రామాలతో పాటు భైంసా మండలంలోని పెండపల్లి, వాటోలి, బోర్గం, హంపులి, ఎగ్గం, కథగ్గం గ్రామాల్లో ఇసుక అక్రమ రవాణా విస్తృతంగా జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు. ప్రత్యేకంగా గ్రామపంచాయతీ స్థాయిలో నియమించిన



జీపీఓలు (గ్రామ పంచాయతీ అధికారులు) ఈ అక్రమాలకు అసలైన సూత్రధారులుగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక మాఫియాతో కుమ్మక్కై ప్రతి ట్రాక్టర్‌కు రూ.500 వరకు లంచం వసూలు చేస్తూ అక్రమ రవాణాకు అనుమతి ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. యాప్ ద్వారా మాత్రమే ఇసుక సరఫరా జరగాలని అధికారికంగా ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆ విధానాన్ని పక్కనపెట్టి పగలు, రాత్రి వేళల్లో ఇసుక తరలింపు కొనసాగుతోందని సమాచారం. పైగా, ఉన్నతాధికారులకు తప్పుడు లెక్కలు చూపిస్తూ అక్రమ సంపాదనలో నిమగ్నమవు తున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుని అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "మన ఇసుక వాహనం" యాప్ ఉద్దేశం నెరవేరాలంటే గ్రామస్థాయిలో జరుగుతున్న అక్రమాలను అరికట్టడం అత్యవసరమని స్థానికులు పేర్కొంటున్నారు.

# ఉపాధి హామీ పనులను సందర్శన

### గ్రామ ఉపసర్పంచ్ గుద్దటి కృష్ణయ్య

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామ ఉప సర్పంచ్ గుద్ద టి కృష్ణయ్య , మరియు పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ సందర్శించారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులు రెగ్యులర్గా చేసుకోవాలని. వేసవికాలం ఎండలు విపరీతంగా ఉండడంతో ఉదయం ఏడు గంటలకు వెళ్లి 11 గంటల వరకు ఉపాధి పని చేయాలని సూచించారు. ఉపాధి పనికి వచ్చే వారి మాస్టర్ మాత్రమే వేయాలని ఇండ్ల దగ్గర ఉన్న వారికి వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు



బాలేశ్వరమ్మ. కూలీలు కురువయ్య యాదమ్మ తిరుపతమ్మతో పాటు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు గ్రామం అభివృద్ధి పథంలో
# గ్రామంలో శానిటేషన్ ప్రోగ్రాం, గ్రామ అభివృద్ధికి కృషి

### అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడం
### గ్రామ సర్పంచి తగిలి ఆనందు

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** అభివృద్ధి పథంలో ఆలేరు గ్రామం దూసుకు వెళ్తుంది. గ్రామ సర్పంచ్ తగిలి ఆనందు ఎంతో కృషి చేస్తూ గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారం దిశగా పోరాడుతున్నారు. ప్రతిరోజు గ్రామంలో వాడ వాడల తిరుగుతూ శానిటేషన్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారు. ఎక్కడ చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు క్లీన్ చేయిస్తున్నారు. డ్రైనేజీ కాలువల శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఇంటింటికి నల్ల నీరు అందిస్తున్నారు. గ్రామంలో వితంతువు. వృద్యాప. వికలాంగ. పెన్షన్స్ కొరకు దరఖాస్తులు చేస్తున్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించే విధంగా మంజూరు చేస్తున్నారు. గ్రామంలో వీధుల గుండా స్తంభాలకు వీధిలైట్లు ఏర్పాటు చేయడం. గ్రామ నడిబొడ్డున పెద్ద లైట్లు ఏర్పాటుచేసి ప్రజలందరూ వెలుతురులో ఉంటూ అందరూ ఆనందంగా సంతోషంగా జీవించేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ ఆనందు తెలిపారు. ఇంకా ఏ సమస్య ఉన్నప్పటికీ కూడా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రజలకు తెలియజేశారు.



# నీటిని నిల్వ ఉంచకుండా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**ఎండాకాలంలో నీటిని వృధా చేయకుండా సక్రమంగా వాడుకోవాలి**

**మునిపంపుల గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం**



రామన్నపేట అక్షిత ప్రతినిధి: గృహాల ముందు మురుగు నీటిని నిల్వ ఉంచకుండా,అపరిశుభ్రత నీటితో అనారోగ్యాల పాలు కాకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని,ఎండాకాలంలో నీటిని వృధా చేయకుండా సక్రమంగా వాడుకోవాలని గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ప్రజలను కోరారు. గ్రామంలో బోటిమీదిగూడెంలో స్థానిక వార్డు సభ్యుడు మేకల జలందర్‌తో కలిసి ఇంటింటికి తిరిగి పలు సమస్యలు పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా నీటి సమస్య తలెత్తడంతో ఎండాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలు నీటిని వృధాగా పోనీయకుండా అదా చేస్తూ అందరికీ సరిపోయే విధంగా సహకరించాలని అన్నారు. గృహాల నుండి విడుదలైన మురికి నీరు నిల్వ ఉండటంతో దోమలు, దుర్గంధంతో అనారోగ్యాలకు గురికావడం జరుగుతుందని అన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, ఇంకుడు గుంతలకు పూర్తిస్థాయిలో ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా ఎవరు నూతన గృహాల నిర్మాణాలు చేపట్టవద్దని ప్రతి ఇంటికి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని. మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామపంచాయతీ పాలకవర్గం ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలు పరిష్కారం చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు సభ్యుడు మేకల జలంధర్, గ్రామపంచాయతీ సిబ్బంది బూడిద మారయ్య,బూడిద ముత్తయ్య, మరియు శిరీషాల స్వామి,కొమిరే తిరుమలేష్,శిరీషాల సుధీర్, శిరీషాల గణేష్, జంగం యాదయ్య, శిరీషాల సురేష్, మిర్యాల రాములు తదితరులు పాల్గొన్నారు.



## అప్పాయిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వేముల రాంచందర్ నియామకం

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు**

అచ్చంపేట, అక్షిత ప్రతినిధి: లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వేముల రాంచందర్ ని గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా ఎన్నుకోవడం మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కి కృషి చేయాలని సూచించారు. గ్రామంలో అభివృద్ధి పనులు అందరు కలిసికట్టుగా ఉండి అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గౌడ్, లింగాల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ -బుడ్డయ్య , మాజీ సర్పంచ్ కాట్రావత్ రవీందర్, మాజీ ఉప సర్పంచ్ జనార్దన్ . అప్పాయిపల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సురేందర్ ,మాజీ ఎంపీటీసీ. శశిదర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్కం రాములు, గోవర్ధన్ శ్రీనివాస్ ,వార్డు సభ్యులు .నరేష్ నరేష్, రాజు, సురేష్ .శ్రీను . కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణానికి కృషిచేస్తా..

**ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి**

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి: సూర్యాపేట ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.సూర్యాపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సూర్యాపేట జర్నలిస్టులు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని శనివారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు అంతా ఏకతాటిపై ఉంటూ తమకు కావలసిన వాటిని సాధించు కోవాలని సూచించారు.తమకి అవసరం అయిన వాటిని అందిపుచ్చుకొని ప్రజలకు చేరాల్సిన సంక్షేమ పథకాలు అందించటంలో కృషి సల్పాలని కోరారు.ప్రస్తుతం జర్నలిస్టులకు అత్యవసరంగా కావలసింది ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం అని, అందుకోసం అవకాశం వచ్చినప్పుడు తన వంతు సహకారం తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సమయంలో ఎమ్మెల్యేని కలిసిన వారిలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వజ్జె వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఐతగాని రాంబాబు, కోశాధికారి తల్లాడ చందన్,సీనియర్ జర్నలిస్టు మిక్కిలినేని శ్రీనివాస్ రావు, బొజ్జ ఎడ్వర్డ్,బుక్క రాంబాబు, ఈటుకూరి రవీందర్,అమరగాని నాగేందర్,రెబ్బ విజయ్,ఉయ్యాల నర్సయ్య,పెనుగొండ మల్లిఖార్జున్, మామిడి శ్రావణ్,మామిడి శంకర్, కంచర్ల సురేందర్,దోసపాటి అజయ్,జంపాల ఉపేందర్,తండ వెంకన్న,వెంకన్న తదితరులు ఉన్నారు.



## రైతులు పండించిన ధాన్యం కొనుగోలు ఎప్పుడు..?

**అధికారుల వైపు ఎదురుచూస్తున్న రైతన్నలు**

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: రైతులు పండించిన పంట ధాన్యం అమ్ముకోవాలంటే రోజుల తరబడి అధికారుల వైపు ఎదురుచూడాల్సిన పరిస్థితి తెలకపల్లి మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో రైతులు పరిస్థితి నెలకొంది. దళారులకు అమ్మకూడదు అంటూ రైతులకు



అధికారులు చెబుతున్నారు తప్ప అధికారులు మాత్రం రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. రోజుల తరబడి రాత్రి పగళ్ళు పండించిన ధాన్యం దగ్గర కావలి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇప్పటికైనా అధికారులు రైతుల దగ్గరికి వచ్చి వెంటనే మొక్కజొన్న పంట ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫైనాన్స్ కమిటీ సమావేశం నిర్వహణ

నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: నాగర్‌కర్నూల్ జిల్లా పాలెంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాలలో 2026 ఏప్రిల్ 25న రెండవ ఫైనాన్స్ కమిటీ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ముఖ్య ఆర్థిక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పరీక్షల శాఖకు సంబంధించిన ఆదాయం-వ్యయాల వివరాలను పరిశీలించి ఆమోదించడంతో పాటు, పరీక్షల నిర్వహణలో భాగంగా పేపర్



సెట్టింగ్, మూల్యాంకనం, వాహన ఖర్చులు మరియు ఇతర సేవలకు సంబంధించిన రేట్లను ఖరారు చేశారు. అదేవిధంగా పరీక్ష ఫీజు నిర్మాణాన్ని కూడా నిర్ణయించారు.

ఈ సమావేశంలో యూనివర్సిటీ నామినీలు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు, మాల్‌ప్రాక్టీస్ కమిటీ మరియు రిజల్ట్ అప్రూవల్ కమిటీ సభ్యులకు చెల్లించాల్సిన హానరేరియంపై చర్చించి ఆమోదించారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో ఆన్ స్క్రీన్ డిజిటల్ ఈవాల్యుయేషన్ సిస్టమ్ (ఓఎస్ డిఇఎస్)కు బదులుగా ఆఫ్‌లైన్ మూల్యాంకనం నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నారు. అలాగే సాధారణ ఆన్సర్ బుక్లెట్ల కొనుగోలు, పరీక్ష శాఖకు సంబంధించిన ఇతర వ్యయాలు మరియు ఈ-వేస్ట్ నిర్వహణపై కూడా ఆమోదం తెలిపారు.

ఇంకా, ఆటానమస్ ఎగ్జామినేషన్ బ్రాంచ్ స్థాపన, అవసరమైన సిబ్బంది నియామకం, కంప్యూటరైజేషన్ సేవలు మరియు మెమోరాండమ్ ఆఫ్ మార్క్స్ సిద్ధీకరణకు సంబంధించిన ఖర్చులను కూడా కమిటీ ఆమోదించింది. అకడమిక్ కార్యకలాపాల ముద్రణ ఖర్చులు సహా ఇతర అంశాలపై చర్చించి సమావేశాన్ని విజయవంతంగా ముగించారు.ఈ సమావేశంలో లైబ్రేరియన్ డాక్టర్ వర్కాల శ్రీనివాసులు, డాక్టర్ కె. సుప్ప, డాక్టర్ సి. నాగరాజు, శివ దొడ్ల, ఎన్. కవిత తదితరులు పాల్గొన్నారు.

## మినీ వాటర్ ట్యాంక్‌కు త్రాగునీటి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వండి

నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: తెలకపల్లి మండల పరిధిలోని గట్టు రాయిపాకుల గ్రామంలో నిరుపయోగంగా ఉన్నటువంటి వాటర్ ట్యాంకు కు పైప్ లైన్ కనెక్షన్ ఇవ్వాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రస్తుతం వేసవికాలం ప్రారంభమై కావడంతో బాటసారి ప్రజలు మరియు కాలనీవాసులు దాహం తీర్చుకునేందుకు ఎంతో అవసరం ఉంటుంది. గ్రామం నుండి పెద్దూరు వెళ్లే రహదారి ప్రక్కల ఉన్న మినీ వాటర్ ట్యాంక్ కనెక్షన్ ఇచ్చి సహకరించాలని ప్రజలు



సర్పంచు ను కోరుతున్నారు. ఇట్టి విషయంపై గ్రామ సర్పంచ్ విజయ్ నీ వివరణ కోరగా త్వరలో కనెక్షన్ ఇచ్చి ప్రజలకు నీళ్లు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

## తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వెలువోలు చిట్టిబాబు నియామకం

**హర్ష వ్యక్తం చేసిన కోదాడ బిజెపి నాయకులు, కార్యకర్తలు**

**బిజెపి పార్టీకి నాయకులకు రుణపడి ఉంటా వెలువోలు చిట్టిబాబు**



**కోదాడ, అక్షిత ప్రతినిధి:** భారతీయ జనతా పార్టీ తెలంగాణ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కోదాడ బిజెపి సీనియర్ నాయకులు వెలువోలు చిట్టి బాబు ను నియమిస్తూ నియామక పత్రం బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు అందజేసినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ రెండోసారి నా నియామకానికి సహకారం అందించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు అదేవిధంగా జిల్లా అధ్యక్షులు, కోదాడ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతీయ జనతా పార్టీ నమ్మకంతో నాకు అప్పగించిన పదవిని వమ్ము చేయకుండా రైతులకు ఏ సమస్య వచ్చినా సకాలంలో అందుబాటులో ఉండి బిజెపి పార్టీ తరఫున పరిష్కరిస్తానని వారు తెలిపారు. అదేవిధంగా పార్టీ అభివృద్ధికి కార్యకర్తలకు పూర్తి సహకారం తోడ్పాటు అందిస్తా నని తెలిపారు

## పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్-2026

**సన్నాహక సమావేశంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్–2026లో భాగంగా మే నెలలో నిర్వహించనున్న జిల్లా స్థాయి ప్రశిక్షణ కార్యక్రమాల సన్నాహక సమావేశం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర



అధ్యక్షులు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కేడర్‌కు సమగ్ర శిక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లాల వారీగా నిర్వహించనున్న ఈ శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై పట్టు సాధించాలని సూచించారు. అలాగే శిక్షణలో పాల్గొనే ప్రతీ కార్యకర్త క్రమశిక్షణతో వ్యవహరించి, నేర్చుకున్న అంశాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని. పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు, జిల్లాల అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అధికారికంగా వాసవి మాత జన్మదినం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:** తిరుమలగిరి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో చౌరస్తాలోని జ్యోతిబాపూలే విగ్రహం వద్ద వాసవి మాత జన్మదినంను అధికారిక పర్వదినంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రకటించిన సందర్భముగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కాల్వ సుజాత, అమరవాది లక్ష్మీనారాయణ, రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్



కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చిత్రపటములకు క్షీరాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తాటిశెట్టి రమేష్, సామా ఆంజనేయులు, పసుపర్తి సత్యనారాయణ, మార్కెట్ డైరెక్టర్లు రాపాక సోమేశ్, దొడ్డ రమేష్, గుండా ఈశ్వరయ్య, కామిశెట్టి శ్రీనివాస్, హెగ్రో మూర్తి శ్రీను, శ్రీధర్, సంపత్, లక్ష్మణ్, బుస శ్రీనివాస్, ఎర్ర వెంకన్న ఆర్యవైశ్యులు కార్యక్రమం పాల్గొనడం జరిగింది.

# ప్రపంచ పశువైద్య దినోత్సవం ఘనంగా నిర్వహణ

**- జిల్లా పశువైద్యాధికారి డా.జ్ఞానశేఖర్**

**నాగర్ కర్నూల్,అక్షిత ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రపంచ పశువైద్య దినోత్సవాన్ని బాబు జగజ్జీవన్ రామ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పశువైద్యులు, పశువైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.

జిల్లా పశువైద్యాధికారి డా. జ్ఞానశేఖర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా పశువైద్యాధికారి డా. జి.వి. రమేష్, రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, అచ్చంపేట అసిస్టెంట్ డైరెక్టర్ హరికృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో




అతిథులు ప్రపంచ పశువైద్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, పశువైద్యుల సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఆధారమని తెలిపారు. రైతుల ఆర్థికాభివృద్ధికి పశువుల ఆరోగ్యం కీలకమని, సమయానుకూలంగా వైద్య సేవలు అందించడం ద్వారా ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్యులు అందిస్తున్న సేవలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని అన్నారు.

జిల్లా పశువైద్యాధికారి డా.జ్ఞానశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో పశు



సంవర్ధక అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. పశువుల వ్యాధుల నివారణ, టీకాల కార్యక్రమాలు, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. పశువైద్య సిబ్బంది సమిష్టి కృషితో జిల్లాలో పశువుల ఆరోగ్య పరిస్థితి మెరుగుపడుతోందని చెప్పారు.

రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పశువైద్యులు సేవాభావంతో తమ వృత్తిని కొనసాగిస్తూ రైతులకు అండగా నిలవాలని సూచించారు. నల్గొండ జిల్లా పశువైద్యాధికారి డా. జి.వి. రమేష్ పశుసంవర్ధక రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం అవసరాన్ని వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని పశువైద్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

# దళితుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి

**మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డికి మెమోరాండం అందించిన ఎమ్మార్పీస్ నాయకులు**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు దళితులకు అనేక హామీలు ఇచ్చిందని,వాటిని ఇప్పటికీ అమలు చేయలేక పోతుందని అందుకోసం అసెంబ్లీలో చర్చించి దళితులకు న్యాయం చేసేలా చర్చ జరపాలని ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని కోరారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యేని కలిసి మెమోరశీడం అందజేశారు. అనంతరం లక్ష్మణ్ మాట్లాడుతూ అంబేద్కర్ అభయ హస్తం కింద రూ.12 లక్షలు మంజూరు చేయాలని,ఎస్సీ కార్పొరేషన్ లో రూ.15 వేల కోట్ల నిధులు కేటాయించి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లిడ్ క్యాప్ భూములు పరిరక్షించి తోళ్ల పరిశ్రమలను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ప్రైవేటు,కార్పొరేట్ విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఫ్రీ సీట్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులకు మూడెకరాల భూముల కేటాయించాలని డిమాండ్



చేశారు. మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ పక్షాన 5859 జియో ప్రకారం దళితుల భూములను రెగ్యులరేషన్ చేసి అమ్ముకునే హక్కు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ,రాష్ట్ర అధికార ప్రతినిధి దుబ్బ రమేష్ మాదిగ,సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి చింత సైదులు మాదిగ, జిల్లా నాయకులు మొండికత్తి లింగయ్య మాదిగ,బచ్చలకూరి సాయి,వేదాస్,నిర్మల్,క్రాంతి,రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రటిఎగ్గిలో అడ్మిషన్ల ప్రచారం ఆపండి

**ఎంఈఓకు ప్రైవేట్ ఉపాధ్యాయుల వినతి పత్రం**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లిలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు గత కొన్ని నెలలుగా తరగతిలో పాఠాలు బోధించాల్సిన ఉపాధ్యాయులను 2026–27సంవత్సరానికి అడ్మిషన్ల కొరకు మండుటెండల్లో వీధుల వెంట తిప్పుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీనిపై విచారించి ఆయా పాఠశాలల యాజమాన్యాలపై చర్య తీసుకోవడం




ద్వారాతమను ఆదుకోవాలని కోరుతూ సత్తుపల్లి మండల ప్రవేట్ టీచర్లు శనివారం సత్తుపల్లిఎంఈఓయన్.రాజేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. మండుటెండలలో ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నందున విద్యార్థుల కొరకుప్రైవేట్ విద్యాసంస్థల అడ్మిషన్ ప్రచారాన్ని " మే" నెల ఆఖరి వరకు ఆపే విధంగా చర్య తీసుకోవాలనికోరారు. మండుటెండల్లో మేము అడ్మిషన్ల ప్రచారానికి వెళ్లి అనారోగ్యానికి గురి అవుతున్నాము. ఎండ తీవ్రతను గుర్తించి మా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రచారము నిలిపివేయాల్సిందిగా చర్య తీసుకోగలరని ఎంఈఓ కు వినతి పత్రం అందజేశారు.

**ప్రచారం నిలిపివేయండి.... ఎంఈఓ**

యాజమాన్యాలు వారు ఉపాధ్యాయులను అడ్మిషన్ల కొరకు మండుటెండల్లో తిప్పటం మానుకోవాలని ఎంఈఓ రాజేశ్వరరావు విద్యాసంస్థల యాజమాన్యాల వారికి తెలియజేశారు. శనివారం ఆయన తన కార్యాలయంలో పాఠశాలల యాజమాన్యాల వారితో సమావేశం నిర్వహించారు. అడ్మిషన్లు పేరిట ఉపాధ్యాయులను ఇబ్బం దులకు గురి చేస్తే చట్టపరమైన చర్య తీసుకుంటానని హెచ్చరించారు. అడ్మిషన్ల ప్రచారంలో భాగంగా ఇతర పాఠశాలలపై అసత్య ప్రచారం మానుకోవాలని హితవు పలికారు. సత్తుపల్లి పట్టణంలో సీబీఎస్ఈ గుర్తింపు కలిగినపాఠశాలలు లేవని తెలిపారు.




## ఈనెల 27 నుండి ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ

### లింగాల తాసిల్దార్ బి.వెంకటేష్

**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** ఈనెల 27 నుండి ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ వెంకటేష్ శనివారం తెలిపారు . ఈ సందర్భంగా అక్షిత దినపత్రికతో వారు మాట్లాడుతూ మూడవ నాలుగవ బ్యాచ్లకు సంబంధించి లింగాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 27 28 29 తేదీలలో మూడవ బ్యాచులకు సంబంధించిన ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. నాలుగవ బ్యాచ్ సంబంధించి మే నెలలో 2,4,5, తేదీల్లో ఎన్యూమరేటర్లు మరియు సూపర్వైజర్ల శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. ఒక బ్యాచ్ లో 34 మంది ఉపాధ్యాయులు పాల్గొంటారు. ఇట్టి శిక్షణ కార్యక్రమానికి చార్జి ఆఫీసర్ తాసిల్దార్ బి వెంకటేష్ ఆధ్వర్యంలో శిక్షణ కొనసాగుతుంది. శిక్షణ అనంతరం మే 11 తేదీ నుండి. గృహ జాబితా మరియు గృహ జనగణన సమయంలో ఏమి చేయాలో, ఏమి చేయకూడదో వారికి మార్గదర్శనం చేసి, స్వీయ గణనపై అవగాహన కల్పిస్తారు. సర్వే చేసే క్రమంలో ఒక ఎన్యూమరేటర్ 200 గృహాలు సర్వే చేయాల్సి ఉంటుంది. ఈనెల 27 27 29 తేదీల్లో నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి ఉపాధ్యాయ బృందం తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. శిక్షణ జరిగే దగ్గర వసతులు ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ తెలిపారు. ఏర్పాట్ల డిప్యూటీ తాసిల్దార్ కృష్ణాజి. రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఇందిరా ,అనిల్ కుమార్, పాల్గొన్నారు.

### బొప్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

## రెగ్యులర్ డాక్టర్లు నియమించండి

### డాక్టర్ రాకుంటే ల్యాబ్ టెక్నీషియల్ దిక్కు..?

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** తెలకపల్లి మండల పరిధిలోని బొప్పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇన్చార్జి డాక్టర్ దిక్కు. ఒకరోజు తెలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. మరొక రోజు బొప్పల్లి ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించాల్సి వస్తుంది. ఇలా ఇన్చార్జులు ఉండడంతో ఈ హాస్పిటల్కు రావాలంటేనే ప్రజలు ఆస్పత్రిలో ఎవరు ఉందరు అని ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొన్నది. డాక్టర్ రాణి రోజు ఒక ల్యాబ్ టెక్నీషియన్ మాత్రమే విధుల్లో ఉంటున్నారు. లక్షల




రూపాయలతో ఆసుపత్రి నిర్మాణం చేసి ఇందులో రెగ్యులర్ డాక్టర్లు మరియు హెల్త్ స్టాప్ లేకపోవడంతో ఆస్పత్రి నిరుపయోగంగా మారే అవకాశం ఉన్నది. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి సారించి ఇట్టి ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్లు నియమించాలని. మరియు ఆస్పత్రిలో సిబ్బందిని కూడా భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### ముఖ్యమంత్రిని సన్మానించిన గంగుల వెంకటరాజిరెడ్డి

**రామన్నపేట, అక్షిత ప్రతినిధి:** రామన్నపేట మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గంగుల వెంకటరాజిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో రామన్నపేట మండలవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### లింగాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో

# వేసవి క్రీడల శిక్షణ కార్యక్రమం

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు

**అచ్చంపేట అక్షిత ప్రతినిధి:**

లింగాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల లో జరుగుతున్న వేసవి క్రీడల శిక్షణ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు మరియు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎదుల నారాయణ గౌడ్ .ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.

ఈ వేసవి శిక్షణ కార్యక్రమం మన నియోజకవర్గా మరియు



రాష్ట్రా యువతకు ఒక గొప్ప వరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే వంశీకృష్ణ కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా, రేపటి తరం ఆరోగ్యవంతంగా, ధైర్యంగా ఎదగాలని క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. 'ఆరోగ్య తెలంగాణ' లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎమ్మెల్యే తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయం.

ముఖ్యంగా ఫుట్‌బాల్ క్రీడ అంటే ముఖ్యమంత్రి కి ఎంతో ఇష్టం. ఆ ఆటలో ఉండే వేగం, వ్యూహం, పట్టుదల ఆయన వ్యక్తిత్వంలోనూ కనిపిస్తాయి. తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారులు రావాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. అందుకే



మారుమూల గ్రామాల్లో కూడా క్రీడా మైదానాలను అభివృద్ధి చేస్తూ, ఫుట్‌బాల్ వంటి క్రీడలను ప్రోత్సహించడానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద, మధ్యతరగతి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే ప్రభుత్వం. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, అది ఒక కెరీర్ అని నమ్మి, క్రీడాకారులకు ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, మెరుగైన శిక్షణ అందిస్తున్న రేవంత్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే వంశీకృష్ణకి మనందరం కృతజ్ఞతలు తెలుపుకోవాలి.అలాగే మన నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, యువతకు ఎప్పుడూ అండగా ఉండే ఎమ్మెల్యే వంశీకృష్ణ ఈ శిబిరం విజయవంతం కావడానికి ఎంతో సహకరించారు.ఈ శిక్షణ శిబిరాన్ని మన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి. మన ముఖ్యమంత్రి మరియు ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా క్రమశిక్షణతో ఆడి, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను అని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న.

లింగాల పట్టణ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెంచేటి శివ,దారారం గ్రామ మాజీ సర్పంచ్ మూడవత్ శ్రీశైలం, అబ్దుల్ భారీ, కురువ శ్రీశైలం, మాజీ ఎంపీటీసీ చికెన్ మల్లయ్య, మర్రిపల్లి బాలస్వామి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో సేవా స్ఫూర్తికి నూతన దిశ..

### యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఘనంగా చలివేంద్రం ప్రారంభం

### ఫ్రీ మెగా మెడికల్ క్యాంప్ నిర్వహణ..

**మియాపూర్, అక్షిత ప్రతినిధి:** మండుతున్న వేసవి వేడిలో ప్రజలకు తక్షణ ఉపశమనం కలిగించాలనే లక్ష్యంతో యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మియాపూర్‌లో చలివేంద్రం ప్రారంభించారు. గత రెండు సంవత్సరాలుగా విజయ వంతంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని ఈ ఏడాది మరింత విస్తృతంగా మియాపూర్ మెయిన్ రోడ్‌లోని హేమదుర్గా మాత ఆలయం సమీపంలో ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత తాగునీరు మరియు చల్లని మజ్జిగను అందిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ,పీఏసీ చైర్మన్.ఆరెకపూడి గాంధీ




,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,టీపీసీసీ జనరల్ సెక్రటరీ వి.జగదీశ్వర్ గౌడ్ ,మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్,హైదర్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ నార్నెశ్రీనివాస్ ,శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ రఘునందన్ రెడ్డి ,నల్ల సంజీవ్ రెడ్డి పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి ట్రస్ట్ చేస్తున్న సేవలను అభినందించారు. ప్రజల కష్టసుఖాలలో భాగస్వామ్యం అవుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం నిజమైన ప్రజానాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. అనంతరం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

అదే సందర్భంలో చలివేంద్రం ప్రాంగణంలో శుభకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ,వాసన్ ఐ కేర్ హాస్పిటల్ మరియు బిగ్ టీవీ సహకారంతో ఫ్రీ మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో మియాపూర్ డివిజన్‌కు చెందిన అనేక మంది ప్రజలు పాల్గొని వివిధ





ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు పొందారు.సేవా కార్యక్రమాలకు పలు ప్రతిష్టాత్మక గుర్తింపులు లభించాయని తెలియజేస్తూ సేవా రత్న నేషనల్ అవార్డు (జి హెచ్ పి యు), సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్, ప్రెస్ వింగ్స్ క్లబ్ బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డు, కమ్మ ఐకాన్ ట్రస్ట్ సేవా రత్న అవార్డు లభించటం ట్రస్ట్‌కు గర్వకారణమని తెలిపారు. మా సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ మెడికల్ క్యాంప్ ద్వారా అనేక మందికి అవసరమైన వైద్య సహాయం అందించగలిగాం. మియాపూర్ డివిజన్ ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాము అని యలమంచి ఉదయ్ కిరణ్ తెలిపారు.


ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల సంజీవ్ రెడ్డి ,వీరేంద్ర గౌడ్ ,మన్నేపల్లి సాంబశివరావు,ప్రభాకర్ రెడ్డి,మహేందర్ ముదిరాజ్,శ్రీనివాస్ ముదిరాజ్,విజయ్ ముదిరాజ్,కట్ల శేఖర్ రెడ్డి,మిరియాల ప్రీతం,అయాజ్ అహ్మద్ ఖాన్,యాదగిరి గౌడ్, గంగాధర్ ,డిఎస్ఆర్కే ప్రసాద్,అట్టేపల్లి రాంప్రభు ,వెంకటేశ్వర రావు ,బాబ్జీ ,వల్లభనేని సత్యనారాయణ ,నరేంద్ర మన్నె, బండి రామకృష్ణ గౌడ్ ,శంకర్,దినేష్ గౌడ్,రవీంద్ర రెడ్డి , దోర్నాల రవి కుమార్,కేశవ్ రావు ,ప్రసాద్,మూర్తి,కృష్ణ,నరేందర్ ,శ్రీనివాస్,గోపీనాథ్,శ్రీమతి.పద్మిని ప్రియదర్శిని,సింధూర,మాధురి,రాజేశ్వరి,నవ్యశ్రీ,శాంత,విజయ,శ్రీరామ్ ,వెంకటనాయుడు,రమణ,చక్రపాణి,కృష్ణ,హనుమంత్ రావు,రావిపాటి కోటేశ్వరరావు,మురళి,గోపాల్,ఆనంద్ రావు,కృష్ణ,నరసింహ రావు, సర్దార్, నరేష్,టీమ్ సభ్యులు శరత్, రాధాకృష్ణ, వంశీ, ప్రవీణ్, రత్నాచారి, సాయి,వాసు,సతీష్,యూత్ నాయకులు నాని, వినోద్, శ్రీకాంత్,ఎంఆర్కే చౌదరి,సంజయ్ ,నందు,రాజు,మహేష్,మల్లికార్జున ,ఉదయ్ కుమార్,డివిజన్ నాయకులు, ట్రస్ట్ సభ్యులు, యువత, కార్యకర్తలు మహిళలు,మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏజెన్సీ గిరిజన గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఉండవద్దు

### - భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్...

**భద్రాచలం (అక్షిత ప్రతినిధి):** ఏజెన్సీ చర్ల, దుమ్ముగూడెం మారుమూల గ్రామాలలో నివసిస్తున్న గిరిజనులకు మంచినీటి సమస్య తలెత్తకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.





శనివారం భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాలు నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు, తాహసిల్దార్ లు, ఎంపీ ఓలు, మున్సిపల్ కమిషనర్ లు, స్పెషల్ ఆఫీసర్లతో వివిధ మండలాలలోని మారుమూల గ్రామాలలోని హెప్టేషన్లలో మంచినీటి సమస్య తలెత్తకుండా తీసుకోవలసిన కార్యాచరణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాలలోని ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, ఎంపీఓలు, స్పెషలాఫీసర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ లు సమన్వయంతో ఏజెన్సీ గిరిజన గ్రామాలలో మంచినీటి ఎద్దడి ఉండవద్దని , మంచినీటి సరఫరాకు సంబంధించిన మిషన్ భగీరథ పైప్ లైన్లు కానీ మోటార్స్ రిపేర్ లో ఉంటే మరమ్మత్తులు చేయించి 24 గంటల్లో మంచినీటి సరఫరా జరిగేలా చూడాలని, దానికి సంబంధించిన ప్రతి స్టేటస్ తనకు పంపించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు..

ఇది ఇలా ఉండగా మంచినీటి సరఫరా చేసే ట్యాంకర్లు, అవసరమైన జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎంపీడీవోలు మంచినీటికి సంబంధించిన ప్రతి సమాచారము కచ్చితంగా అందించాలని ఆయన సూచించారు. చర్ల, దుమ్ముగూడెం లో పూసగుప్ప, బోధ న పెల్లి, కూర్నవల్లి, లక్ష్మీపురం, సుబ్బంపేట గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండ అవసరమైతే ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేయాలని అన్నారు. ప్రతి ఎంపీడీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కార్యాలయంలలో హెల్ప్ లైన్లు ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. ఎండాకాలంలో ఈ మూడు నెలలు గ్రామాలలో ప్రజలకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉంటున్నందున సంబంధిత అధికారులు బోర్లన్నీ రిపేర్లు చేయించి మంచినీరు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు..

గ్రామాలలో ఎక్కడైనా మంచినీటి సమస్య తలెత్తితే వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని ఆయన సూచించారు..

ఈ నేపథ్యంలో ఏజెన్సీ మండలాలైన చర్ల దుమ్ముగూడెం లోని మారుమూల గ్రామాలలో మంచినీటి సమస్య తలెత్తితే సంబంధిత ఈ ఈ ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మానిటరింగ్ చేయించి సమస్య పరిష్కరిస్తానని, మంచినీటి సరఫరాకు కరెంటు సమస్య, సోలార్ రిపేర్, బోర్వెల్ రిపేర్ ఏమైనా ఉంటే తప్పకుండా మరమ్మత్తులు చేయించి గిరిజనులకు మంచినీటి సమస్య పరిష్కరిస్తానని ఐటీడీఏ పీవో బి రాహుల్ జిల్లా కలెక్టర్ అంకిత్ కు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ఓ పవర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్స్, డ్రామా శిక్షణ తరగతుల పోస్టర్ విడుదల చేసిన సర్పంచులు

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** వేసవి సెలవుల సందర్భంగా గుండ్లపల్లి లోని స్పార్కిల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో మే 2వ తేది నుండి నెల రోజుల పాటు నిర్వహించనున్న డాన్స్, డ్రామా (చిల్డ్రన్ ఆక్టింగ్ )క్లాస్సేస్ సంబందించిన పోస్టర్ ను శనివారం సర్పంచ్ లు చింతల అనిల్ (గుండ్లపల్లి స్టేజి), సొల్లు అజయ్ వర్మ (గునుకుల కొండాపూర్), సామ రాజిరెడ్డి (పీచుపల్లి) ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పార్కిల్ స్కూల్ యాజమాన్యం, మాస్క్ ఇన్స్టిట్యూట్ (ఆక్టింగ్ ), డిస్క్ డాన్స్ అకాడమీ కోచ్ లు,మాస్క్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు స్థానికులు పాల్గొన్నారు.



# లేబర్ కోడ్స్ రద్దుకై పోరాటాన్ని ఉధృతం చేయాలి

### భారత కార్మిక సంఘాల సమాఖ్య పిలుపు

### 140వ మే డే సందర్భంగా చికాగో అమరవీరుల స్ఫూర్తితో కార్మికుల ఐక్యత అవసరం

**భైంసా, అక్షిత ప్రతినిధి:** కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. హరిత పిలుపునిచ్చారు. శనివారం భైంసా మండలం వనాల్పాడ్ గ్రామంలో మే డే పోస్టర్‌ను విడుదల చేశారు.




ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం తర్వాత ఆధునిక కార్మిక వర్గం ఏర్పడిందని, యాంత్రికీకరణ కారణంగా కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. పనిగంటలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులు పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారని గుర్తు చేశారు.

ఆందోళనలను అణిచివేయడానికి పెట్టుబడిదారుల వర్గం కాల్పులకు దిగిందని, అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, నాయకులను ఉరితీసి జైలు శిక్షలు విధించారని తెలిపారు. ఆ అమరవీరుల త్యాగాలే మే డే చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మికుల హక్కులను హరించే చట్టాలను అమలు చేస్తున్నదని విమర్శించారు. కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 140వ మే డేను విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, నరేందర్, భారతి, లక్ష్మి, శ్యామల, వనిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి చిన్నారి ప్రతిభకు గౌరవ వేదిక

### ఘనంగా పిల్లల గ్రాడ్యుయేషన్ వేడుక

**జగిత్యాల అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణంలోని సిద్ధార్థ గ్రూప్స్ వారు తమ పాఠశాలల లో చదివి మంచి మార్కులు సంపాదించిన వారికి 2026 ఏప్రిల్ 24 శుక్రవారం రోజున వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కేవలం అవార్డుల పంపిణీకి మాత్రమే కాకుండా, ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం, అభినందించడం, ప్రేరేపించడం లక్ష్యంగా నిర్వహించబడింది అని పాఠశాల డైరెక్టర్ హరిచరన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన దశను ఆనందంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణ ఆనందోత్సాహాలతో కళకళలాడింది




ఈ సందర్భంగా నిర్వహించిన గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ప్రత్యేకంగా నిలిచింది. విద్యార్థులను ఒక్కొక్కరిని వేదిక పైకి ఆహ్వానించి, ప్రిన్సిపల్, డైరెక్టర్లు వారి చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. పాఠశాల డైరెక్టర్ హరిచరన్ రావు మాట్లాడుతూ చిన్న విజయాలను గుర్తించి గౌరవించడం ద్వారా పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు. ఈ అవార్డు వేడుక విద్యార్థులకు కొత్త ఉత్సాహాన్ని నింపి,మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు ప్రేరణనిచ్చింది అని అన్నారు.

# మే 5న నర్సంపేటలో ‘హిందూ ధర్మ సమ్మేళనం

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** నర్సంపేట పట్టణంలో మే 5వ తేదీన నిర్వహించనున్న ‘హిందూ ధర్మ సమ్మేళనం’ గోడపత్రికలను శనివారం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. హిందూ ధర్మ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.





భారతదేశం హిందుత్వానికి ప్రతిరూపమని, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ హిందూ సంప్రదాయాలను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. గడపలో కులం.. గడప దాటితే హిందువులం అనే నినాదంతో ఐక్యతను చాటాలన్నారు. వచ్చే నెల 5న పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగే ఈ సమ్మేళనానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న హిందువులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సమితి బాధ్యులు సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, మోతె సమ్మిరెడ్డి, పోలబోయిన మురళీధర్, దార్ల రమాదేవి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.